ఉన్నత విద్యకు..విదేశాలవైపు..!

-నగరం నుండే ఎక్కువ మంది విద్యార్థుల ఆసక్తి -బ్యాంకు రుణాల కోసం దరఖాస్తుల వెల్లువ
-ఇంటిగ్రేటెడ్ కోర్సులకూ పెరుగుతున్న ఆదరణ

హైదరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:
ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తేందుకు నగర విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. చాలా దేశాల్లో చదువుకుంటూ ఉద్యోగం చేసుకునే విధానం అమల్లో ఉంది.చదువుకు అర్థిక భారం తీర్చుకునేందుకు పార్ట్‌టైం ఉద్యోగాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. విదేశాలకు వెళ్ళేందుకు అయ్యే ప్రయాణ ఖర్చులు,విద్యాసంస్థల ఫీజులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. నగరంలోని వివిధ బ్యాంకులకు విదేశీచదువుల రుణం కోసం ఏటా 30వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం 40వేల నుంచి 50వేలకు పైగా విద్యార్థులు విదేశాలకు యూజీ,పీజీ తదితర కోర్సులు చేసేందుకు వెళ్తున్నారు. వీరిలో సుమారు 20వేలమంది వరకు సొంత నిధులనే సమకూర్చుకుంటున్నారు. ఒక్కొక్క విద్యార్థి విదేశాలకు వెళ్ళేందుకు రూ.5 లక్షల వరకు రుణాలు తీసుకుంటున్నారు. గత కొన్నేళ్ల నుంచి విద్యా రుణాలు తీసుకున్న విద్యార్థుల రికవరీలు ఆశాజనకంగా ఉన్నాయని పలుబ్యాంక్ మేనేజర్లు వివరిస్తున్నారు. విద్యారుణాలు ఇస్తున్న దరఖాస్తులు ప్రతియేట వేలల్లో పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు.

ఇంటిగ్రేటెడ్ కోర్సులకు ఆదరణ..
విదేశాల్లో చదివేందుకు విద్యార్థులు ఎక్కువ మంది ఆసక్తి చూపించడంతో నగరంలోని చాలా విద్యాసంస్థలు ఇంటిగ్రేటెడ్ కోర్సులు ప్రవేశపెట్టాయి. తొలి రెండేళ్ల పాటు నగరంలోనే చదువు పూర్తి చేసి ఆతర్వాతి ఏడాది విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తారు. దీనికి సంబంధించి విదేశీ విద్యా సంస్థలతో స్థానిక విద్యాసంస్థలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. జేఎన్‌టీయూ,ఉస్మానియా తదితర విశ్వవిద్యాలయాల్లో ఇండిగ్రేటెడ్ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. జేఎన్‌టీయూహెచ్ ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ కోర్సులకు గత నాలుగైదు ఏళ్లలో విపరీతమైన గిరాకీ వస్తోంది. దీనిని గుర్తించిన వర్సిటీ ..వచ్చే రెండు మూడేళ్లలో ఈతరహా కోర్సులను మరింత పెంచేందుకు కసరత్తు చేస్తుంది.

ఉద్యోగ అవకాశాలే లక్ష్యం..
విదేశాల్లో ఉన్నతవిద్యను అభ్యసించిన చాలా మంది ఆదేశాల్లోనే ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. డిగ్రీ,ఇంజనీరింగ్ వంటి కోర్సులు విదేశాల్లో చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. గ్రేటర్ పరిధి నుంచి విదేశాలకు యూజీ,పీజీ తదితర కోర్సులు చేసేందుకు వెళ్ళేవారి సంఖ్య ఏటా వేలలో పెరుగుతూ వస్తోంది. అమెరికా,అస్ట్రేలియా,ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, చైనా, జపాన్,ఇంగ్లాండ్,అర్జెంటీనా, బ్రిటన్, కెనడా, బంగ్లాదేశ్, సింగపూర్,స్విట్జర్లాండ్ వంటి దేశాలకు వెళ్ళేవారు గణనీయంగా పెరుగుతున్నారు. ఆయా దేశాల్లో చదవు పూర్తిచేస్తూనే ఖాళీ సమయాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఈవచ్చిన ఆదాయంతోనే నెలవారి అయ్యే ఖర్చులను భర్తీ చేసుకుంటున్నారు. ఉద్యోగం కోసం ప్రత్యేంకంగా వెళ్ళాలంటే వీసా నిబంధనలు అడ్డు వస్తుండటంతో చదువుకోవడానికే ఎక్కువ మంది విదేశాలకు వెళ్తున్నారు.

దళారుల ఉచ్చులో..
విదేశాల్లో మీపిల్లల్ని చదివించాలంటే మ మ్మల్ని స ంప్రదించండి.అంటూ నగరంలో చాలా సంస్థలు ఆకర్షిస్తున్నాయి. వీటిల్లో కొన్ని బోగస్ సంస్థలు ఉన్నాయి. వీటితరపున దళారులు కీలకపాత్ర పోషించి సొమ్ము చేసుకుంటున్నారు.ఇంజనీరింగ్,మెడిజిన్, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సుల్లో చేర్పిస్తామంటూ పలువురు దళారులు విద్యార్థుల నుంచి రూ.లక్షల్లో మొఉదస్తు వసూళ్లు చేసి ఆతర్వాత ముఖం చాటేస్తున్నారు. ఇలాంటి కేసులు నగరంలో ఏటా వందకు పొగా నమోదవుతున్నాయి. అలాంటి వారి ఉచ్చులోపడొద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన బుక్ ఫెయిర్‌లో పాల్గొన్న పుస్తకప్రియులు

రసరమ్యం నేత్రపర్వం
'శివకళ్యాణ చరణారవిందం' నృత్యరూపకం

నాట్యగురువులు నళిని, శరత్‌చంద్రలను బిరుదులతో సత్కరిస్తున్న ముఖ్యఅతిథులు శ్రీనివాస్,. విశ్వరతన్, ప్రసాద్ తదితరులు

రవీంద్రభారతి, డిసెంబరు 22 ప్రభాతవార్త :
శ్రీచక్ర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ 15వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ డైరెక్టర్, ప్రముఖ నృత్యగురువు డా. నళిని రమణ నిర్వహణలో సుమారు 50మంది శిష్యబృందంచే శివపార్వతుల అర్ధనారీశ్వర అంశంపై అత్య ంత అద్భుతంగా ప్రదర్శింపబడిన శివకళ్యాణ చరణారవిందం నృత్యరూపకం ఆహూతులైన అశేష ప్రేక్షకులు, కళాప్రియులకు రసరమ్యం, నవరసభరితంగా నేత్రపర్వం కావించి ప్రశంసలందుకుంది. ఈ నృత్యరూపకానికి చంద్రకాంత్ నట్టువాంగం, ఇందిరా గోవర్ధనమ్, కె.శారదలు గాత్రం, శ్రీధరాచార్యులు మృదంగం, కె.అనిల్‌కుమార్ వయోలిన్, ఎస్.రమణ వేణువుతో అద్భుత వాద్యసహకారాన్ని అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సినీనటుడు ఘర్షణ శ్రీనివాస్, విశ్వరతన్, బులుసు ప్రసాద్ తదితరులు జ్యోతి ప్రకాసనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగిస్తూ శ్రీచక్ర మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ గత 15ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులను గొప్పకళాకారులుగా తీర్చిదిద్దడంతోపాటు వారికి తమ ప్రతిభను చాటుకొనేందుకు జాతీయ కళావేదిక రవీంద్రభారతి వేదికను అందించడమే కాకుండా వినూత్న, విలక్షణమైన శాస్త్రీయ, సంప్రదాయ కళాప్రదర్శనలు నిర్వహిస్తూ కళాకారులను ఇతోధికంగా ప్రోత్సహించడం హర్షదాయకమని సంస్థ డైరెక్టర్, నాట్యగురువు డా. నళిని ఎంతగానో అభినందించి, చివరిగా ప్రఖ్యాత నృత్యగురువు డా. నళినిరమణను నాట్యవైశాలి బిరుదుతో, సుమన్ ఆర్ట్స్ అకాడమీ శరత్‌చంద్ర బులుసును నాట్యమయూరి బిరుదులను ప్రదానంచేసి ఘనంగా సత్కరించి వారి కళాసేవలను ప్రశంసించారు.

తెలంగాణ స్వాతంత్ర్య పోరాటయోధుడు జైని మల్లయ్య గుప్తా కన్నుమూత

చిక్కడపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త:
తెలంగాణ స్వాతంత్ర్య పోరాటయోధుడు జైని మల్లయ్య గుప్తా(97) బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. కొద్దికాలంగా వృద్ధాప్యంతో బాధపడుతున్న మల్లయ్య గుప్త నగరంలోని ఆయన కుమారుడు మధుసూదన్ నివాసంలో ఉంటున్నాడు. ఉమ్మడి నల్గగొండ జిల్లాలోని భువనగిరి ప్రాంతానికి చెందిన జైనిమల్లయ్యకు నలుగురు కుమారులు రమేశ్, రవీందర్, మధుసూధన్, ప్రకాశ్, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన సతీమణి సునంద 10ఏళ్ళ కింద మరణించారు. మృతదేహాన్ని బాగ్‌లింగంపల్లిలోని అచ్చయ్యనగర్‌లోని ఆయన కుమారుడి నివాసానికి తీసుకువచ్చారు. మృతదేహాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ప్రొఫెసర్ హరగోపాల్, గద్దర్, పాత్రికేయులు కె.శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, కంది ప్రతాప్‌రెడ్డి, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ బి.వెంకటస్వామిగౌడ్,సిపిఐ నాయకురాలు, పశ్యపద్మ, సిపిఎం నేత శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఇ.టి.నర్సింహా, సహాయ కార్యదర్శి చాయాదేవి, స్టాలిన్, ఏఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. భువనగిరిలో జన్మించిన మల్లయ్యగుప్త ఆంధ్రమహాసభ ఉద్యమానికి ఆకర్షితులై కమ్యునిస్ట్ సిద్ధాంతాన్ని నమ్మి పార్టీలో పనిచేశారని అన్నారు. నిజామ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అనేక కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపారని, తెలంగాణ విమోచన తర్వాత భువనగిరి పురపాలక సంఘానికి తొలి చైర్మన్‌గా ప్రజలకు సేవలందించారని కొనియాడారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనేందుకు ఇంట్లో చెప్పకుండా ముంబైకి వెళ్లారని గుర్తు చేశారు. నిజామ్ రాచరిక వ్యవస్థకు, గ్రామీణ భూస్వామ్య దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి నేతృత్వంలో సాగిన మహోద్యమంలో మల్లయ్యగుప్త పాల్గొన్నారని అన్నారు. కాగా అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం అంబర్‌పేట నింబోలిఅడ్డ స్మశానవాటినలో జరిగాయి

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సు ప్రారంభం

తార్నాక, డిసెంబర్ 22 ప్రభాతవార్త:
తార్నాకలోని ఎన్ఐఎన్‌లో గురువారం ఘనంగా న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా 54వ వార్షిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డయాబెటీస్, పౌష్టికాహారం తధితర అంశాలపై మాట్లాడారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరై డిహెచ్‌ఆర్ అండ్ డైరెక్టర్ జనరల్ ఐసీఎంఆర్ డా. రాజీవ్ బహల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహారంపై మరింత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఆహార అలవాట్లపై ఏ మేరకు పౌష్టికాహారం తీసుకోవాలని ప్రోటీన్, కార్బోహైడ్రేడ్స్ ఎంత పరిమాణంలో ఉంటాయి అనే డైట్ న్యూట్రిషన్‌పై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహణ కల్పించాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకుఎరుగుతున్న డయాబెటీక్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కప్పుడు ప్రజలు ఎక్కువగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినెవారని నేటి రోజుల్లో అవి తీసుకోకుండా జెంక్‌ఫుడ్, రైస్‌ను ఎక్కువగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిని నియంత్రించేందుకు స్వయంగా ఆహారపు ఇండెక్స్‌ను తయారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డాక్టర్ మెహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీస్ సెంటర్

సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డైరెక్టర్ డా. హేమలత

చైర్మన్ డా. వి.మోహన్ మాట్లాడుతూ ఆహారంలో ఫైబర్, నట్స్, చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు.సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ హెల్తీ డైట్ తీసుకోవడం వల్ల నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఫెర్నాండెంజ్ రావు, డా.బి. దినేష్‌కుమార్,సైంటిస్టులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభినందన నేటి యువతకు స్ఫూర్తి

-తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

ఎం.కె.అభినందనను సత్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి, జస్టిస్ చంద్రకుమార్, ఎం.కె.రాము తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త:
చిన్న వయస్సులోనేర్చుకున్న నాట్యం కొనసాగిస్తూ వివాహానంతరం లండన్‌లో స్థిరపడినా నాట్యకళను విదేశీయులకు సైతం శిక్షణ ఇస్తున్న 'అభినందన' కళ పట్ల అంకితభావం, నిబద్ధత నేటి యువతకు స్ఫూర్తి అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శిఖరం ఆర్ట్ థియేటర్స్, ఆరాధన కల్చరల్ అసొసియేషన్, సచ్చినదానంద కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువు ఎం.కె.అభినందన(యుకె)కు అభినందన సత్కార కార్యక్రమం తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి పురస్కారాన్ని అందించి ప్రసంగించారు. తండ్రి రసమయి రాము కవితాఝరి తల్లి ఆశాలతల తనయగా అభినందనకు ప్రోత్సాహం అందించి ఆమె ఉన్నతస్థానంలో చూసుకోవడంలో ఆనందపడుతున్నారని, ఇది ప్రతి తల్లిదండ్రులు అలా తమ సంతానంను పెంచాలన్నారు. విశ్రాంత ఉమ్మడి ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ సభను ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి, రసమయి సంస్థ అధినేత డాక్టర్ ఎం.కె.రాము, ప్రముఖ చలనచిత్ర నటి అర్చన, నృత్య విశ్వవిద్యాలయం, సిలికానాంధ్ర కాలిఫోర్నియా ప్రొఫెసర్ పి.రమాదేవి, టీవీ, నిర్మాత, దర్శకులు డి.సురేశ్‌కుమార్, నిర్వాహకులు జి.కృష్ణ, లోకం కృష్ణయ్య, ఎం.రత్నాకరశర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు కృష్ణం కలయసఖి(తరంగం), దశావతార రూపకం, అన్నమయ్య కీర్తనలు డి.సాత్విక, యోగితాశ్రీ, ఎస్.శ్రీహర్షిత, కె.రన్వీత చంద్ర, టి.సాయిమేఘన, వై.సమన్విత తదితరులు అద్భుతంగా నిర్వహించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మనోహర్ వ్యవహరించారు.

ప్రశ్నించినందుకు కారుతో ఢీ

-మహిళ మృతి -రాయదుర్గంలో కారు డ్రైవరు అరెస్టు

గచ్చిబౌలి, డిసెంబరు 22 ప్రభాతవార్త
నిర్లక్ష్యంగా కారు నడిపిన కారణంగా రోడ్డు మీద పారుతున్న మురుగు నీరు పక్కనే వెళ్తున్న ద్విచక్రవాహనదారుల మీద చిల్లడం ఒక మహిళ మృతికి దారి తీసింది. వాహనదారులు ప్రశ్నించడంతో కోపోద్రిక్తుడైన కారు డ్రైవర్ ఏకంగా రెండు ద్విచక్రవాహనాలను నిర్లక్ష్యంగా ఢీకొట్టగా, ఓ వాహనం మీద ప్రయాణిస్తున్న మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. దీంతో మహిళ మృతికి కారణమైన బెంజు కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఈనెల 17వ తేదీన అర్ధరాత్రి ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన సయ్యద్ సయుపుద్దీన్ జావేద్, అతని భార్య మరియా మీర్(25)లు ఓ ద్విచక్రవాహనం మీద, జావేద్ సోదరులు మినాజుద్దీన్, రషద్ మిస్బాలు మరో ద్విచక్రవాహనం మీద కేబుల్ బ్రిడ్జీని చూసేందుకు మాదాపూర్‌కు వచ్చారు. అక్కడి నుంచి అర్ధరాత్రి 1గంట ప్రాంతంలో టిఫిన్ తినేందుకు గచ్చిబౌలి వైపు బయలుదేరారు. ఈక్రమంలో రోడ్డు మీద ప్రయాణిస్తున్న వీరి వాహనాల మీద పక్కనే ఓ బెంజి కారు (ఎపి09 ఎం0001) వెళ్లడంతో రోడ్డు మీద పారుతున్న మురుగు నీరు వీరిమీద పడింది. దీంతో కారు డ్రైవర్ రాజసింహారెడ్డిని జావేద్ సోదరులు మినాజుద్దీన్, రషద్‌లు ప్రశ్నించారు. దీంతో కోపంతో రెచ్చిపోయిన రాజసింహారెడ్డి వారి వాహనాన్ని ఢీకొట్టి ఆగకుండా వేళ్లాడు. దీన్ని గమనించిన జావేద్ అతని భార్యలు ద్విచక్రవాహనంతో బెంజి కారును వెంబడించేందుకు ప్రయత్నించగా, గచ్చిబౌలి అట్రియం మాల్ వద్ద జావేద్ వాహనాన్ని సైతం ఢీకొట్టిన బెంజి కారు డ్రైవర్ రాజసింహారెడ్డి అక్కడి నుంచి పారిపోయాడు. కారు ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న జావేద్ భార్య మరియా మీర్‌కు తీవ్ర గాయాలు కాగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరియా మీర్ బుధవారం ఉదయం మృతిచెందింది. దీంతో బాధితులు రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు మహిళ మృతికి కారణమైన రాజసిం హారెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు బెంజి కారును స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జూపార్కు నుంచి అమ్రాబాద్ ఫారెస్ట్ రిజర్వ్‌కు చిరుత పులి తరలింపు

చార్మినార్,డిసెంబరు 22 ప్రభాతవార్త :
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డ పోతారం అటవీ ప్రాంతం సమీపంలోని హెటిరో ఫార్మసీ ల్యాబ్స్‌లోకి దూరిన చిరుత పులిని హైదరాబాద్ పాతబస్తీ శివారులో ఉన్న జూపార్కుకు తరలించిన విషయం విధితమే.కాగా ఐదు రోజల పాటు జూపార్కు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హకీం ఆధ్వర్ యంలో వైద్యులు చిరుత పులికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.నెహ్రూ జూలాజికల్ పార్కులో ఉన్న చిరుత పులి ఆరోగ్యంగా ఉండటంతో జూపార్కు అధికారులు గురువారం సాయంత్రం చిరుత పులిని రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నల్లమల్ల అడవి అమ్రాబాద్ ఫారెస్ట్ రిజర్వ్‌కు తరలించారని జూపార్కు అధికారులు తెలిపారు.

చిరుత పులి

బస్‌స్టాప్‌ను కబ్జాచేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

-ఆర్టీసి ఎండి సజ్జనార్‌కు ఆనంద్ కుమార్‌గౌడ్ వినతి

సజ్జనార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:
గత 25ఏళ్లుగా గోశామహల్ నియోజకవర్గంలోని ఆఘాపురాలో ఉన్న బస్‌స్టాప్‌ను కొంతమంది అక్రమదారులు గ్రిల్స్ పెట్టి కబ్జాచేశారని గోషామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఏం.ఆనంద్‌కుమార్‌గౌడ్ టిఎస్ఆర్టీసి ఎండీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బస్‌భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఉన్న బస్‌స్టాప్‌ను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాగా వెంటనే ఎండీ స్పందించి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న బస్‌స్టాప్‌ను కాపాడుకోవడానికి సజ్జనార్‌ను కలిసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ , నరేష్‌భాను, మహ్మద్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో క్రిస్‌మస్ వేడుకలు

హైదరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:
నేడు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రెస్‌క్లబ్ కమిటీ తెలిపింది. ప్రతియోటా డిసెంబరు 25న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమానికి మైనార్టీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే క్రాంతికిరణ్, పుడ్‌కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, మైనార్టీ కమిషన్ మాజీ చైర్మన్ శంకర్‌లుక్, మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ ఎండీ కాంతి వెస్లి, అడిషనల్ డిసిపి షర్మిలా పాల్గొని ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా మొట్టమొదటిసారిగా ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే ఈకార్యక్రమానికి ప్రముఖ పాస్టర్‌లు పాల్గొంటారన్నారున. ఈనంతరం రాత్రి 7గంటలకు క్రిస్మస్‌విందు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నార్మ్ డైరెక్టర్‌గా డాక్టర్. సిహెచ్ శ్రీనివాస్‌రావు

చార్మినార్,డిసెంబరు 22 ప్రభాతవార్త :
రాజేంద్రనగర్‌లోని నార్మ్ డైరెక్టర్‌గా డాక్టర్.సిహెచ్ శ్రీనివాస్‌రావు రెండవ సారి పదవి బాధ్యతలు స్వీకరించారు.భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) డాక్టర్.సిహెచ్ శ్రీనివస్‌రావును రెండవ సారి జాతీయ వ్యవసాయ పరిశోధన నిరా వ్హణ సంస్థ (నార్మ్) డైరెక్టర్‌గా నియమించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో నార్మ్ స్థాయిని మరింత ఉన్నత స్థాయికి చేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.కాగా డాక్టర్ శ్రీనివాస్‌రావు వాతావరనం మార్పు, ఆకస్మిక ప్రణాళిక,రెయిన్ వాటర్ మేనేజ్‌మెంట్,అగ్రికల్చరల్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై పరిశోధన చేశారు.ఐసిఎఆర్-నార్మ్ హైదరాబాద్ అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్‌రావు ఉన్నారు.

గ్రామీణ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

-యూత్ పి.టి అసోసియేషన్

హైదరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:
గ్రామీణప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని యూత్ పి.టి అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు మనీష్‌కుమార్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 160మందికి డిజిటల్ ట్రైన్ టీచర్లుగా పనిచేస్తున్నారన్నారు. గత నాలుగు నెలలుగా వారికి వేతనం సైతం అందిస్తున్నామన్నారు. దీంతోపాటు ప్రతి ఉద్యోగికి ఒక సంవత్సరం తర్వాత భీమా సౌకర్యం అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకే ఈఅవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజిక పరంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో క్రీడా పరికరాలు ఏమైనా అవసరం ఉన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నామరన్నారు. అలాగే తమసంస్థ పేరు చెప్పి కొందరు అనధికారిక శిక్షణ సంస్థలు నడుపుతున్నారని అలాంటి వారికి మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. అలాగే కొందరు తెలియన వ్యక్తులు తమసంస్థపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అలాంటి వ్యక్తులపై భవిష్యత్‌లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మనీష్ కుమార్

చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

-ఆన్‌లైన్ మోసాలకు గురి కావొద్దు : ఎస్ఐ గిరి

చౌడాపూర్ డిసెంబర్ 22,ప్రభాతవార్త :
బాలల హక్కుల పరిరక్షణ కొరకు మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో చౌడాపూర్ మరియు మందిపాల్ విద్యార్థులకు జిల్లా చైల్డ్‌లైన్ మరియు పోలీస్ కళాజాత బృందంతో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్సై గిరి మాట్లాడుతూ..ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దంటూ,విద్యార్థి దశలో కేవలం చదువుపైనే దృష్టి సారించాలని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.సమాజంలో జరుగుతున్న ఆడపిల్లలపై లైంగిక దాడులు, పిల్లల అక్రమ రవాణా వాటిని ఎదుర్కొనే విషయాలను షీ టిం బృందం మరియు కళాకారులతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.చైల్డ్ లైన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...బాలల సంరక్షణ కొరకు విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే చైల్డ్ సంస్థ ఉచిత నెంబర్ 1098కి సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లింగప్ప, సర్పంచ్ కొత్త రంగారెడ్డి,యువ నాయకుడు రాజశేఖర్,షీ టిం బృందం నరసింహా లు,హెచ్ఎం అలముద్దీన్,రామచంద్ర,విద్యార్థులు,అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు,పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ పటిష్టతపై కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ

-ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చొరవతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో

తాండూర్ జూనియర్ కళాశాలకు రెండు కోట్లు మంజూరు

-తాండూర్ అభివృద్ధి రోహిత్ రెడ్డికే సాధ్యం

-జోగు ఎబినేజర్ టిఆర్ఎస్వీ అధ్యక్షుడు ఎబ్ నైజేర్

తాండూరు టౌన్ డిసెంబర్22,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపరంగా అనేక కోట్లు ఖర్చు పెట్టి నిరుపేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని టిఆర్ఎస్వీ అధ్యక్షుడు ఎబ్ నైజేర్ పేర్కొన్నారు.గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. . ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థుల ,కళాశాల సిబ్బంది పలు సమస్యలను ఎమ్మెల్యే తెలపడంతో ఆయన మంత్రి సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తాండూరుకు నూతన జూనియర్ కళాశాల మంజూరు చేయడానికి ఎంతో కృషి చేయడంతో జరుగుతుందని హామి ఇచ్చిన కొద్ది రోజులలోనే కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేయడంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కీలక పాత్రం పోషించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,మంత్రి సబితా ఇంద్రారెడ్డిలకు టిఆర్ఎస్వీ తరపున ప్రత్యేక దన్యావాదాలు తెలియజేశారు.

సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : పెంటయ్య

పూడూరు మండలం తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్యను సన్మానిస్తున్న యువకులు

పూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :
తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎపి కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌కు హాజరయ్యే ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులకు 16 రోజులపాటు వంద లీటర్ల పాలతోపాటు పండ్లను పంపిణీ చేసినందుకు గాను యువజన సంఘాల అధ్వర్యంలో గురువారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలనుండి ఎస్ఐ,కానిస్టేబుల్ కోచింగులకోసం వచ్చే అభ్యర్థులకు తనవంతు సహకారంగా రోజువారీగా పండ్లు,పాలను అందజేశానని ఇందులో భాగమై తనకు సహకరించిన గణేష్ గ్రూప్‌కి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తిర్మలాపూర్,రాకంచెర్ల గ్రామాల యువజన సంఘాల సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

కొర్రెములలో పలు అభివృద్ధి పనులకు పంచాయతీ తీర్మానం

కొర్రెముల పంచాయతీ సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:
కొర్రెముల గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పలు అంశాలపై తీర్మానాలు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల పంచాయతీ సర్వసభ్య సమావేశం గురువారం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గ్రామాభివృద్ధి కొరకు పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని సీసీ కెమెరాలు మరమ్మతు చేపట్టి రెండు టీవీలు కోనుగోలు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. గ్రామంలోని శివాలయం వరకు భూగర్భ డ్రైనేజీ లైన్ మరమ్మతు పనులు చేపట్టడం, యువశక్తి బిల్డింగ్ వద్ద మురుగు కాల్వల మరమ్మత్తు పనులు చేపట్టాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీ బోడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, కట్ట బార్గవి, పర్నాటి బాబు, మాటూరి సుష్మ, అరుంధతి, గొబ్బరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యుపిఎస్ పాఠశాలను పరిశీలించిన సర్పంచ్

తలకొండపల్లి డిసెంబర్22,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలోని యుపిఎస్ స్కూల్ ఉన్న స్టూడెంట్‌కు ప్రాక్టికల్స్ చేయిస్తూ విద్య బోధించడం జరుగుతుందని ఉపాధ్యాయురాలు రాజేశ్వరి భూపతి నాయక్,రమ్య చెప్పారు. గురువారం యుపిఎస్ స్కూల్‌ను సర్పంచ్ చంద్రయ్య పరిశీలించి పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏ విధంగా పెడుతున్నారని పిల్లలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రైవేట్ పాఠవాలకన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చక్కగా చదువు చెప్పడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య,విలేజ్ సెక్రటరీ బాలరాజ్,సార్ శ్రీశైలం,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.242.34 కోట్ల మంజూరు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే
- హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

షాద్‌నగర్, డిసెంబర్ 22, (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, పట్టణానికి మరింత అభివృద్ధి చేయడామనే నా అభిలాష, షాద్‌నగర్ అభివృద్ధి కోసం, ప్రజల బాగు కోసం ఎల్లకాలం కష్టపడుతానని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్పష్టం చేశారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో, పురపాలక మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గా అభివృద్ధికి 242.34 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఆయన మీడియాకు వెల్లడించారు. రాబోయే రోజుల్లో షాద్‌నగర్ మున్సిపాల్టీతో పాటు అన్ని గ్రామాలు మరింత అభివృద్ధి చెందబోతున్నాయని ఆయన అన్నారు. విడుదలైన 242.34 కోట్ల నిధులతో నిర్వహిస్తున్న అభివృద్ధినులను ఒక్కొక్కటిగా మీడియాకు వివరించారు. కొత్తూరు నుంచి షాద్‌నగర్ వరకు పాత జాతీయ రహదారి నిర్మాణం కోసం రూ.45కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని, అదేవిధంగా మరమ్మత్తుల కోసం రూ.61.90 కోట్లు విడుదల చేసి మరో రూ.2.85 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాడ్డ గ్రామ పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు గాను నియోజకవర్గంలోని 37 గ్రామ పంచాయతీలకు రూ.7.4 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల ప్రత్యేక మరమ్మతు కోసం రూ.18,68 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వరద ప్రభావంతో పాడైన రోడ్లు మరమ్మతు చేయడానికి గాను రూ.43.39 కోట్లు విడుదల కావడం జరిగిందన్నారు. హెచ్ఆర్‌డీసీఎల్ నిధుల ద్వార కొత్తూరు మున్సిపాలిటీలో రోడ్ల అభివృద్ధి కోసం 50కోట్లు,, హెచ్ఎండీఏ నిధుల ద్వార కొత్తూరు, షాద్‌నగర్ మున్సిపాలిటీలకు చెరో 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ నిధుల ద్వార తండాలకు రోడ్ల నిర్మాణం కోసం రూ.8.12 కోట్లు, విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు, ఫోల్ వైర్ల కోసం 12 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన విలేకరులకు వివరించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ఇవే కాకుండా మరిన్ని శాఖలకు అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలను మరో మీడియా సమావేశంలో పూర్తిగా వివరిస్తానని ఆయన తెలిపారు. ప్రజలు, మీడియా, పార్టీ నాయకుల సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి చేసి తీరుతామని ఆయన అన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు తమకు తోచిన విధంగా ఆరోపణలు చేస్తున్నారని, ఒక్కసారి నియోజకవర్గం అభివృద్ధి చూసి మాట్లాడాలని ఆయన తనదైన శైలిలో ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో నిదులు పంపిస్తున్నామని, మా నిధులతో కేంద్రం నడుస్తుందని ఇది తెలియని బీజేపీ నాయకులు అవగాహన రహితం అసత్య ప్రేలాపనలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడో ప్రారంభం అయ్యాయని, కరివేన, ఉద్దండపూర్ తదితర ప్రాంతాల నుంచి పనులు జరుగుతున్నాయని అక్కడి నుంచి పనులు ఇక్కడికి చేరుకునే వరకు సమయం పడుతుందని, దీనిని ప్రతి సారి రాజకీయం చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కచ్చితంగా కట్టించి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, ఎంపీపీలు మధుసూదన్‌రెడ్డి, ఇద్రీస్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్లు బక్కన యాదవ్, చిట్టెం దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

-పెద్దఎత్తున హాజరైన అయ్యప్ప స్వాములు,ప్రజాప్రతినిధులు
-అయ్యప్ప నామస్మరణంతో
మార్మోగిన ఆలయ ప్రాంగణం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
తాండూరు అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ కూతురు చిన్నారి హన్వీక పుట్టిన రోజు సందర్భంగా మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో తాండూరు అయ్యప్ప టెంపుల్ మార్మోగింది.ఈ మహాపడిపూజ మహోత్సవంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణ మోహన్,బిసి కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్,ఉపేంద్ర,రాష్ట్ర షిప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాల్ రాజ్,జడ్పివైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్ ,తాండూరు జడ్పిటిసి గౌడి మంజుల వెంకటేశం,బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపిపి స్వరూప రెడ్డి,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురషోత్తం రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీ గౌడ్,బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్లు సునీతా సంపత్,విజయ్ లక్ష్మి,తాండూర్ పిఆర్టియూ సంఘం నాయకులు వెంకట్ రామ్ రెడ్డి,ఆరవైశ్య సంఘం ప్రెసిడెంట్ కటకం వీరేందర్ ,టిఎల్ ఎఫ్ ప్రెసిడెంట్ బసంత్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్,మున్సిపల్ కౌన్సిలర్లు ,ఆర్డివో అశోక్ కుమార్, తాండూరు వీరాశైవ సమాజం నాయకులు కురుమ సంఘం నేతలు,వివిధ కుల సంఘాల నాయకులు భాను,బాలు,విజయ్,శ్రీశైలం,నరేష్,హరీష్,లక్ష్మణ చారీ, యాలాల ,బషీరాబాద్,పెద్దేముల్ తాండూరు మండలాలకు చెందిన సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పూజలో పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాల్సిందే

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నరసింహా మాదిగ

నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

షాద్‌నగర్, డిసెంబర్ 22, (ప్రభాతవార్త) : వచ్చే చట్ట సభల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లులను ప్రవేశపెట్టి వెంటనే చట్టబద్ధత కల్పించాల్సిందేనని డిమాండ్ చేస్తూ మందకృష్ణమాదిగ నాయకత్వంలో జరిగే మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నరసింహా మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఫరూఖ్‌నగర్ ఎమ్మార్పీఎస్ మండల సమావేశం ఏర్పాటు చేయడంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నరసింహామాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే నెల 6న బెంగుళూరులో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులు సూచించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, లేనిచో ఎన్ని పోరాటాలు చేయడానికైన తాము సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఫరూఖ్‌నగర్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులుగా భూషన్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఆంజనేయులు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల సురేష్‌మాదిగ, కోశాధికారిగా వినోద్ కుమార్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా విజయ్‌మాదిగ, సలహాదారులుగా రాఘవపురం సురేందర్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా బాలరాజ్ మాదిగ, నర్సింహులు మాదిగ, ఆశోక్, కేశవులు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లెపల్లి బాలరాజు, బొబ్బిలి పాండు, చెన్నగాళ్ల శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది బిజెపి పభుత్వమే

షాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :
తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ కంజర్ల ప్రకాష్ తెలిపారు. గురువారం షాబాద్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కిరణ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్యకర్తలు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. కొత్త పోలింగ్ బూత్ కమిటీలు వేయాలని శక్తి కేంద్ర ఇంచార్జీలకు దిశనిర్దేశం చేశారు. బీజేపీ పార్టీలో చేరడానికి షాబాద్ మండల యువత ఉత్సాహంగా ఉన్నారని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. షాబాద్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ ఉంటుందని ర్యాలీకి కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సేల్ కన్వీనర్ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, శ్రీశైలం, మహేందర్, నరేష్, హరీష్, మహేష్, ఆంజనేయులు, అనంతం, సంజీవ, శ్రీశైలం, విక్రమ్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కంజర్ల ప్రకాష్

నేడు పూడూరు మండల సర్వసభ్య సమావేశం

పూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :
ఈనెల 23వ తేదీ శుక్రవారం రోజున (నేడు) పూడూరు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ వరలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్తు సమావేశపు హాలలో ఉదయం 11 గంటలకు ఎంపిపి మల్లేశం అద్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు,సర్పంచులు,పలు శాఖల అధికారులు సమాలంలో హాజరై సమావేశాన్ని జయద్రం చేయాలని ఆమె కోరారు.

ముక్కోటి ఏకాదశికి భక్తుల రాకకు ఏర్పాట్లు చేస్తాం: చైర్మన్

యాంనంపేట్‌లోని శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి దేవాలయాన్ని సందర్శించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:
ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో విచ్చేసే భక్తుల కొరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధికారులతో అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని యాంనంపేట్‌లోని శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి ఆలయంలో జనవరి 2 వ తేదిన ముక్కోటీ ఏకాదశి సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనం కొరకు ఆలయాన్ని సందర్శించనున్నందున భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని చైర్మన్ అన్నారు. గురువారం చైర్మన్ కొండల్ రెడ్డి, కమిషనర్ ఎ. సురేశ్‌తో కలిసి ఆలయాన్ని సందర్శించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న దృష్ట్యా క్యూలైన్ల ఏర్పాటుకు బారికేడ్లు, వాహనాల పార్కింగ్, తాగునీటి వసతి తదితర అంశాలపై తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆలయాన్ని చైర్మన్‌తో కలిసి సందర్శించిన వారిలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, దేవాదాయ కమిటీ చైర్మన్ పి. రాజేశ్ గౌడ్, ఏఈ. నరేశ్, నర్రి కాశయ్య తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మర్పల్లి డిసెంబర్ 22ప్రభాతవార్త : మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన బషిర్ మియా బార్య కుల్సుంబీ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రాంథాలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి కుటుంబ సభ్యలకు అంత్యక్రియలకు పంపిన 5వేల రూపాయలును స్థానిక సర్పంచ్ సురెంద్రరెడ్డి గురువారంమృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఉప సర్పంచ్ చంద్రశేకర్ బిఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు సోఫి షాపి బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 22,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహెష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆయన సూచించారు. అలాగె అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు. మద్యహ్నం 12గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పెర్కొన్నారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి : ఎఓ పద్మావతి

పంటలను పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి.

బొంరాస్‌పేట్,డిసెంబర్22,ప్రభాతవార్త ః
బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి తిరుమలపూర్‌లో పంటలను పరిశీలించారు.కుసుమ,వేరుశేనగ,వామ పంటలను పరిశీలించి రైతులకు సూచనలు,సలహాలు అందించడంజరిగిందన్నారు.రైతులు ఎఈఓలు గ్రామాలకు వచ్చినప్పుడు తమ పంటలను క్షేత్రస్థాయిలో చూపించి సాగుచేసిన పంటలను నమోదు చేసుకోవాలని అన్నారు.వేరుశనగ పంటలో రసంపీల్చే పరుగును గమనించడం జరిగిందన్నారు.పురుగు నావారణ కోసం ఇమిడాక్లోప్రడ్ 60 మి,,లీ మందును 200లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకుసూచించారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ హేమ,రైతులు పాల్గొన్నారు.

నేటి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మేడ్చల్, డిసెంబర్ 22. ప్రభాతవార్త ః
కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు వ్యతిరేక విదానాలపై నిరసనగా నేడు మేడ్చల్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఓ ప్రకటనలో కోరాడు.ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ధర్నాకు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి, సింగిల్‌విండో, వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చాడు.

విద్యార్థులు గణితం పై ఆసక్తి పెంపొందించుకోవాలి

బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గణిత మేధావి శ్రీనివాస రామా నుజన్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు,

గణిత ఉపాధ్యాయులతో పాటు హెచ్ఎంను సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు.

గణిత మేళా ప్రదర్శనను తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

శ్రీ గాయత్రి పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోట్‌పల్లి మండలంలో

కోట్‌పల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త; విద్యార్థులు చిన్నప్పటి నుండి గణితం పైన ఆసక్తిని పెంపొందించుకోవాలని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీఎచ్ వెంకట్‌రత్నం అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన గణిత మేధావి శ్రీనివాస రామా ుజన్ గారి జన్

గచ్చిబౌలిలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి నమ్రత

మైనార్టీల సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం

చార్మినార్, డిసెంబరు 22 ప్రభాతవార్త : మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పు ఈశ్వర్ అన్నారు. చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిశారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నందకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సలావుద్దీన్ లోధీ ధన్యవాదాలు తెలిపారు. సలావుద్దీన్ లోధీ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలిబండ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మహ్మద్ హమేర్ పాల్గొన్నారు.

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

చదువుతో పాటు చిన్నారులు వారి మేదోశక్తిని పెంపొందించే విధంగా అన్ని రకాల కార్యక్రమాలను నిర్ణయించడం జరుగుతుందని శ్రీనిది విశ్వభారతి హైస్కూల్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. గురువారం మధురానగర్‌లోని శ్రీనిధి విశ్వభారతి హైస్కూల్‌లో గణిత శాస్త్ర పితామహుడైన డాక్టర్ శ్రీరామానుజన్ 135వ జయంతిని పురస్కరించుకుని గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులు తయారుచేసిన డైరెక్టర్ గణితానికి సంబంధించిన వివిధ నమూనాలను పరిశీలించారు. ఇందులో వర్కింగ్ మోడల్ ఆఫ్ అసెండింగ్ అండ్ డిసెండింగ్ ఆర్డర్, జియోమెట్రికల్ సీటి, వర్కింగ్ మోడల్ ఆఫ్ ఈవెన్ అండ్ ఆడ్ నంబర్స్, వర్కింగ్ మోడల్ ఆఫ్ ఏటియమ్, వర్కింగ్ మోడల్ డిజిటల్ క్లాక్, అడిషనల్ మెషీన్, సబ్‌ట్రాక్షన్ మెషీన్, డివిజన్ మెషీన్, వర్కింగ్ మోడల్ ఆఫ్ ఇంటిజీజర్స్, వర్కింగ్ మోడల్‌ఆఫ్ కంపేరింగ్ నంబర్స్, వర్కింగ్ మోడల్ ఆఫ్ ఆంగిల్స్, ఎవాల్యుయేషన్ ఆఫ్ మనీ, మెజర్‌మెంట్, బర్త్‌డే లక్కీ నంబర్, వర్కింగ్ మోడల్ ఆఫ్ ఎల్‌సియమ్ అండ్ హెచ్‌సిఎఫ్, అనలాగ్ అండ్ డిజిటల్ క్లాక్, ఈక్విలెంట్ ఫ్రాక్షన్స్, పార్ట్ ఆఫ్ సర్కిల్, పిగ్గీ బ్యాంక్ తదితర అంశాలను పొందపరచారు. వారు తయారుచేసిన నమూనాలను తల్లిదండ్రులు పుపాధ్యాయులు తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిది విశ్వభారతి హైస్కూల్ డైరెక్టర్ కొల్ల లక్ష్మణ్ , ప్రిన్సిపల్ గీత, వైస్‌ప్రిన్సిపల్ విమల, ఇన్‌చార్జ్ రావత్, రాజేశ్వర్, కోఆర్డినేటర్ సాయిరాం, ఉపాధ్యాయులు కుముదవల్లి, భవాని, జ్యోతి, దీప్తి, పూర్ణిమ, రాధిక, హైమ శ్రీ, శిరీష, సుమ, శ్రీదేవి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ జయంతి సందర్భంగా వివిధ వేశాధారణలో చిన్నారులు

పి.వి.రావు, అంబేద్కర్, వెంకటస్వామి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న చెన్నయ్య

పి.వి.రావు, వెంకటస్వామి సేవలు మరువలేనివి

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

సైఫాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త: పేద ప్రజలు, దళితుల అభ్యున్నతి కోసం కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.రావు చేసిన సేవలు మరువలేనివని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య చెప్పారు. వారు చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజలు ఎన్నటికి మరిచిపోలేరని ఆయన కొనియాడారు. గురువారం స్ఫూర్తి భవన్‌లో జరిగిన పి.వి.రావు, వెంకటస్వామి వర్ధంతి సభలో జి.చెన్నయ్య ప్రసంగించారు. దళితులంతా కలిసి ఐక్యంగా ఉండాలని ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పి.వి.రావు పెద్ద ఎత్తున ఉద్యమించి చివరికి ప్రాణాలనే అర్పించారని, దళితుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. మాలల సమగ్రాభివృద్ధి కోసం పి.వి.రావు ఢిల్లీ మొదలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, పలు రాష్ట్రాలలో ఎంతో కృషి చేసిన గొప్ప త్యాగశీలి అని జి.చెన్నయ్య చెప్పారు. అలాగే వెంకటస్వామి పేదల ప్రజలు, కార్మికుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. అంతకు ముందు ఆయన పి.వి.రావు, వెంకటస్వామి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జంగా శ్రీనివాస్, మన్నే శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో ఘనంగా క్రిస్మస్ ఉత్సవాలు

చార్మినార్, డిసెంబరు 22 ప్రభాతవార్త : జహానుమా సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్‌లో గురువారం ఘనంగా క్రిస్మస్ ఉత్సవాలు జరిగాయి. డైరెక్టర్ బ్రదర్ యేసు ప్రభ్రహరన్ క్రిస్మస్ గురించి వివరించారు. పలువురికి క్రిస్మస్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ డైరెక్టర్ బ్రదర్ యేసు ప్రభహరన్, సిబిఎస్ఇ హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎడ్వర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : లింగాని

అడ్డగుట్ట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. తుకారాంగేట్ బోయబస్తీలో కొనసాగుతున్న రోడ్డు పనులను గురువారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూడి ప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ జిహెచ్ఎంసి ఏఈ వేణు బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, కైరంకొండ యాదగిరి, ఎల్లయ్య, వసంత, ప్రవీణ్, పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : మర్రి

కంటోన్మెంట్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోరె ్కలు నెరవేరుతాయని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు పెద్ద తోకట్టలోని శ్రీ దత్తాత్రేయ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డుసభ్యుడు పాండుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌యాదవ్, అరుణ్‌యాదవ్ పాల్గొన్నారు.

క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు అందజేసిన మర్రి రాజశేఖర్ రెడ్డి . . .

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద కిస్టియన్లకు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండుయాదవ్, క్రిస్టియన్ అర్గనైజేషన్ ప్రతినిధులు జీవరత్నం, బి.ఎస్.మూర్తి, జాన్‌విక్టర్, నర్సింగ్ రావ్ పాల్గొన్నారు.

దారుషిఫాలో ఉచిత వైద్య శిబిరం

చార్మినార్, డిసెంబరు 22 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి 98వ జయంతి సందర్భంగా చార్మినార్ నియోజకవర్గంలోని దారుషిఫా మైదానంలో 24వ తేదీ శనివారం ఉదయం రాష్ట్ర బిజెపి మెడికల్‌సెల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు బిజెపి మైనార్టీ సెల్ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు. బిపి, షుగర్, గుండె, ఎముకులు, కళ్లు, గైనకాలజీ తదితర జబ్బులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నామని ఆయన తెలియజేశారు. రాష్ట్ర బిజెపి మెడికల్ సెల్ ఇంఛార్జి డాక్టర్ ఎ.సురేందర్, డాక్టర్లు సమత, దీపక్ శర్మ, రాజశేఖర్‌తో పాటు అస్టర్ ప్రైమ్ ఆసుపత్రి డాక్టర్లు శిబిరం పాల్గొంటున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శబరికి తరలివెళ్లిన స్వాములు

మెట్టుగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజుల పాటు నిష్టతో దీక్ష చేసిన వందలాది మంది స్వాములు మెట్టుగూడ అయ్యప్పస్వామి ఆలయం నుంచి ఇరుముడులు కట్టుకొని ప్రత్యేక పూజలు చేసి శభరికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా నగర మాజీ మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శబరిమల యాత్రకు స్వాములు క్షేమంగా వెళ్లిరావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టెంపుల్ ప్రసిడెంట్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీఆర్ యువసేనా నాయకులు వీరన్న గురుస్వామి, మణికంఠ స్వామి, కొన్నె సంపత్‌థ, మణిగౌడ్, చరణ్, టెంపుల్ సాయి. మురళి, పెయింటర్ శ్రీను, తరుణ్, ఉమాకాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ

అడ్డగుట్ట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: అన్ని పండుగలను సంతోషంగా జరుపుకోవాలనేఉద్దేశంతో సిఎం కేసిఆర్ అన్ని మతాల వారిని ప్రోత ్సహిస్తున్నారని బిఆర్ఎస్ నాయకుడు బత్తుల నారాయణ తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.ఎసాయన్న ఎసూచనల మేరకు గురువారం మోండా డివిజన్‌లోని అంబేద్కర్ నగర్‌లో క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎస్.రాము, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్

జీడిమెట్ల, డిసెంబర్22 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సాయిబాబా నగర్, దయానంద్‌నగర్‌లలో ఏలిమా ప్రార్థనా మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలకు మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ భగవంతుని సేవ చేసినవారందరికి మంచి జరుగుతుందని, అదే విధంగా తోటి మానవులకు ఆపద సమయంలో సహాయం చేయడం కూడా భగవంతునికి సేవ చేయడంతో సమానమన్నారు. క్రిస్మస్ పండుగను క్రిష్టియన్ సోదరులందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ వారందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, ప్రభాకర్, రాజుగౌడ్ ఉన్నారు.

ఎన్ఎంసీ అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం

నిజాంపేట్, డిసెంబర్22 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మున్సిపల్ కార్యాలయంలో గురువారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో రోడ్డు అభివృద్ధి పనులు, డ్రైనేజీ పనులు, ఎస్ఎన్‌డీపీ పనులు, బస్తీ దవాఖాన, శ్మశానవాటిక, కమ్యూనిటీ హాల్స్, డంపింగ్‌యార్డ్ వంటి తదితర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ వంశీకృష్ణ, ఎన్ఎంసీ అధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పేట్‌బషీరాబాద్, డిసెంబర్22 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర, కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చే సిన ఫాదర్ వినీత్ జార్జి మాట్లాడుతూ జీసస్ చెప్పిన బోధనలు మనకు ఆదర్శమని, ప్రేమ, శాంతి, కరుణ, క్షమాపణ అందరిలోనూ ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జీసస్ పుట్టుక నాటకం చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరశెట్టి సుందరరాజు, అకాడమిక్ డైరెక్టర్ నరశెట్టి సరిత, ప్రిన్సిపల్ శర్మిల, లత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

ఎస్‌డి సిగ్నోడియా కళాశాల స్వర్ణోత్సవాలు

చార్మినార్, డిసెంబరు 22 ప్రభాతవార్త : చార్‌కమాన్‌లోని అగర్వాల్ శిక్షా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర్‌లాల్ సిగ్నోడియా కళాశాల స్వర్ణోత్సవ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను 24వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నామని సమితి ప్రతినిధులు వెల్లడించారు. అగర్వాల్ శిక్షా సమితి ప్రాంగణంలోని భగవాన్‌దాస్ మండపంలో కళాశాల స్వరోత్సవం కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిధిగా, తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ అధ్యక్షులు వేమిరెడ్డి నరసింహరెడ్డి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పి.రఘురాం, అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ కేడియాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారు తెలియజేశారు.

చిన్నారుల మృతికి అధికారులే బాధ్యత వహించాలి

కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లో ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇద్దరు చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో గోల్నాక చౌరస్తాలో ఒకరు ప్రాణాలు కోల్పోగ, ప్రస్తుతం నింబోలిఅడ్డాలో మరోక చిన్నారి ప్రాణాలు విడిచిందని, ఇందుకు అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపించారు. వారి కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ఈ ప్రమాదాల గురించి సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. అధికారులలో మార్పులు రాకపోతే వారిని తక్షణమే బదిలీ చేయాలని కోరారు.

రైతుల అదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే

సైఫాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త: దేశంలోని రైతుల సంక్షేమం కోసం విశేషంగా సేవలు అందించిన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ సేవలు మరువలేనివని, ఆయన్ని అదర్శంగా తీసుకుని రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులకు సేవలు అందించాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన చరణ్‌సింగ్ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టె రైతులు అష్టకష్టాలో ఉన్నారని, వారిని అన్ని విధాల అదుకోవాల్సిన బాధ్యత కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందని స్పష్టం చేశారు. ఊరికే రైతుల సమస్యలు పరిష్కారిస్తాం, గిట్టుబాటు ధర కల్పిసాం, రుణాలను మాఫి చేస్తాం, ప్రాజెక్టులు కడతాం, విద్యుత్, నీరు అందిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేయరాదని హెచ్చరించారు.

ఘనంగా వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం

సైఫాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త: ప్రముఖ దళిత నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) వర్ధంతి కార్యక్రమం గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల ఆయన విగ్రహం ఎదుట ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి శంకర్‌రావు, బిజెపి నేత, పార్లమెంట్ మాజీ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఇడి సర్వయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు కె.బాలకృష్ణ, గోల్లపల్లి దయానందరావు, కరణం కిషన్, పి.ప్రసాద్, వెన్న సదానంద్ తదితరులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు వెంకటస్వామి చేసిన విశేష సేవలను కొనియాడారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట మహిళలు నిరసన ప్రదర్శన

సైఫాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త: బిల్కిస్‌భాను రివ్యూ ఫిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టి వేయడాన్ని నిరసిస్తూ ఆనేక మంది మహిళలు గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆనేక మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ 2002 సంవత్సంలో గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఒక సామూహిక అత్యాచారంలో పాల్గొని కుటుంబ సభ్యులను హత్యచేసిన కేసులో దోషులుగా తేలిన 11 మందిని గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీన్ని సవాల్ చేస్తూ బెల్కీస్ భాను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రివ్యూ ఫిటిషన్‌ను కొట్టివేయడం దారుణమన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించలేక పోవడమే కాకుండా నిందితులకు మార్గాలు సుగమనం చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నళిని, జ్యోతిశ్రీమాన్, రాధిక, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించాలి

సైఫాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజుల రీయంబర్స్‌మెంట్ 2200 కోట్లు, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది నిజాం కళాశాలకు చెందిన విద్యార్థులు గురువారం బషీర్‌బాగ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబోమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాగా విద్యార్థులు పట్టుదలతో దిష్టిబోమ్మను దగ్ధం చేసి తీవ్రంగా నిరసన తెలిపారు. నిజాం కళాశాల ఎబివిపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి హర్ష మాట్లాడుతూ కళాశాలలో జూనియర్, సినీయర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పధకాన్ని అమలు చేయాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు శ్రావణ్, సభ్యులు సాయికుమార్, సురేష్, సాయినాథ్, శివరాజ్, నరసింహ, అజయ్, శివాజీ, అనుహ్య, పవన్, మనోజ్, మహేష్, చంద్రకాంత్, అంజి, ఇందు, దివ్య, పూజిత సాయితరుణి, రోహిణి, గాయిత్రి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ సుధా టాలెంట్ పాఠశాలలో సైన్స్‌ఫేర్

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి న్యూ వివేకానంద నగర్‌లోని విజ్ఞాన్ సుధా టాలెంట్ పాఠశాలలో గురువారం సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుధారాణి, నాయకులు ఆంజనేయులు, వినోద్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు), సౌత్ జోన్, 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం.12/SE(P)SZ/GHMC/2022-23, తేదీ: 21.12.2022. పనిపేరు: బహదూర్‌పురా నియోజకవర్గంలో KS2B అలియాబాద్ నాలాపై చన్నీ కీ బట్టీ నుండి అహమ్‌ద్ దౌలా బాగ్ వరకు వరదనీటి కాలువ నిర్మాణం. డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 22.12.2022న మ.1.00గం.ల నుండి. బిడ్‌ల స్వీకరణకు చివరి తేదీ మరియు సమయము: 06.01.2023 మ.03.00 గం.ల వరకు. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం. సూపరింటెండింగ్ ఇంజనీరు (ప్రాజెక్టులు) వారి కార్యాలయము, సౌత్‌జోన్, GHMC, ఫోన్ నెం. 7337364207. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/-సూపరింటెండింగ్ ఇంజనీర్, (ప్రాజెక్టులు) సౌత్ జోన్, GHMC.

DIPR.No.10465-PP/CL/Advt/1/2022-23 తేదీ: 22.12.2022

వార్త VAARTHA CLASSIFIEDS

LOST AND FOUND

★ I HAVE LOST MY HUSBAND Original XSM Identity card No. AP-17/6004342, issued on 26-05-2010 at Zilla Sainik Welfare Officer Ranga Reddy. while my House renovation at Defence Colony, Neredmet X Road on 21-11-2022.

(Ro.No.45469)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

PUBLIC NOTICE

The General public are hereby informed that Sri. Gunti Vinod Kumar S/o. Sri. Gunti Ramulu, aged about 32 years, Occ: Private employee, R/o H.No. 1-54/55 in Old Hafeezpet, Miyapur, R.R.District approached my client M/s. Shriram Finance Ltd., Chikkadpally Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed in his favour with my client towards secure the loan amount. If any person/s or Financial institutions have any claim or interest or Right in the below mentioned property, approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction.

SCHEDULE OF THE PROPERTY

All that the House No: 1-54/55, in Gramakantam, admeasruing 90sq. yards or 75.24sq., mtrs., along with built up area 200 sq., feet (A.C.C.) situated at Hafeezpet village, GHMC Serilingampally Circle, Serilingampally Mandal, R.R. District and bounded by: North : 30' wide Road. South : H.No:1-54/50 of Bhagvanthu. East : H.No: 1-54/53 of Laxman. West : H.No: 1-54/49 of Gopal.

Sd/- (N.V.RAMANA MURTHY)
Advocate
1-2-215/15/2, Domalguda, Hyderabad.
Phone : 9440142424.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R. DISTRICT, AT :: HAYATHNAGAR O.S. NO. 955 OF 2022

BETWEEN :
SHAIK NASEEMA BEGUM & 7 OTHERS ...PLAINTIFFS
AND
SRI BADDAM CHANDRA REDDY & ANOTHER ...DEFENDANTS
TO
ALL CONCERNED
Sir,
Whereas the above named Plaintiffs filed the above suit seeking declaration to declare them as the absolute owners of the suit schedule property i.e. Plot No.47, admeasuring 300 Sq.Yards, in Survey No.188, 188/A, 191 of Bagh Hayathnagar Village Haythnagar Mandal, Ranga Reddy District, being the legal heirs of Late Shaik Jani Miya, S/o Shaik Osman Ali. The Hon'ble Court posted the matter on 30.12.2022 at 10.30 a.m. for your appearance.
if any person/persons have the objection for the said declaration are requested to appear before this Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 30.12.2022 at 10-30 a.m. either in person or through Counsel duly instructed along with documents in respect of their claim. Otherwise the matter will be disposed of in your absence.

("BY ORDER OF THE COURT")
(V. RANGA REDDY)
Advocate
H.No.11-8-148 (Plot No.33 & 34), Vikas Nagar, Saroornagar, Hyderabad 500 035, Tel No.**98480 79418**
(COUNSEL FOR THE PLAINTIFFS)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OFCHITS/ ARBITRATOR,ERRAGADDA, AT HYDERABAD (SOUTH) ABR.CF.NO: 251 OF 2022

BETWEEN:
**M/S.MARGADAR

అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ రాగుల

వనస్థలిపురం, డిసెంబరు 22 ప్రభాతవార్త: సమస్యలు లేని కాలనీలుగా ఎల్‌బినగర్ నియోజక వర్గాన్ని తీర్చిదుద్దతానని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్‌లోని పలు కాలనీలలో కూ. కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపనలు చేసారు. డివిజన్‌లోని బిఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ ఫేజ్-4లో 31లక్షలతో సిసిరోడ్డు, శ్రీనివాసపురం రోడ్ నెం.6లో 28.9 లక్షలతో సిసి రోడ్డు, శక్తినగర్‌లో 20 లక్షలతో సిసి రోడ్డు, మల్లికార్జుననగ్‌లో 28.9లక్షల వ్యయంతో వాటర్ స్టాగ్నేషన్, ఓంకార్‌నగర్‌లో రూ. 16లక్షలతో సిసి రోడ్డు, ఎఫ్‌సిఐ కాలనీ ఫేజ్-1లో వాకింగ్‌ట్రాక్ నిర్మాణం, ఎఫ్‌సిఐ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, వేములయ్యగౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్, దూసరి మధుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్‌రాజ్, పివి నర్సింహ్మారావు, రాజునాయి, నవీద్, మిట్టా రామ్మోహన్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట ఏరియా ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు : ఎమ్మెల్యే

సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల, సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్‌శ్యాం తదితరులు

మలక్‌పేట, డిసెంబరు 22 ప్రభాతవార్త: మలక్‌పేట ప్రభుత్వ రియా ఆసుపత్రుల్లో సకల సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యాం, వైద్యులతో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రుల్లో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించి రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ రంగాలకు దీటుగా పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే వారి సంఖ్య కూడా భారీగా పెరిగిందని చెప్పారు. కోవిడ్ బి-7 వేవ్ నేపథ్యంలో ఆసుపత్రిలో ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఆసుపత్రిలో కోవిడ్ ప్రత్యేక వార్డ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్ మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జునప్ప, అక్బర్‌బాగ్ కార్పొరేటర్ మినాజుద్దీన్, సిబ్బంది కరుణాకర్, జయకర్, నాయకులు అలిం, అన్వర్ పాష తదితరులు పాల్గొన్నారు

నాగార్జున మాంటిస్సోరి స్కూల్లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

విద్యార్థులకు బహుమతులను అందజేసిన రజనీవిఠల్‌రెడ్డి

వనస్థలిపురం, డిసెంబరు 22 ప్రభాతవార్త: వనస్థలిపురం డివిజన్, శ్రీనివాసపురం కాలనీలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్లో గురువారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన చిన్నారులకు పాఠశాల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. భారతీయుల మేధాశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గణితం, సైన్స్ సబ్జెక్టులకు అధిక ప్రాధాన్యమిచ్చి, ఒక్కో సబ్జెక్టుకు రెండేసి పీరియడ్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థల సిఇఓ ఎ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఏ.లక్ష్మి, ఇంఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ పరిధిలో గురువారం చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్తతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హనుమాన్‌నగర్ రూ.53లక్షలతో, ఫణిగిరీ కాలనీలో రూ.33లక్షలతో వీడిసిసి రోడ్డు పనులు, మారుతీనగర్ రోడ్డునెంబర్ 12లో రూ.60లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లో రూ.1.56 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి డివిజన్ అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్, వినోద్‌యాదవ్, నాయకులు బద్దురి వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్, హరిబాబు, శరత్‌చంద్ర, కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, కిషన్, జ్యోతి, శిల్పా, నజీర్ పాల్గొన్నారు.

ఇరుముడితో శబరిమలకు తరలిన అయ్యప్పస్వాములు

ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి తదితరులు

రామంతాపూర్, డిసెంబరు 22 ప్రభాతవార్త : రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలోని హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల దీక్షకాలం ముగిసే రోజులలో దీక్ష విరమణకు శబరిమలకు వెళ్లే ముందు ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారని, అయ్యప్ప గురుస్వాముల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలు భక్తి శ్రద్ధలతో చేయాలని సూచించారు. అయ్యప్ప స్వాములకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. శబరిమల యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నాగశేఖర్, యాకాంతరాము, శివ, హరీష్, బిఆర్ఎస్ నాయకులు సంబెట్ నరేష్, జహంగీర్, సూరం శంకర్, అరవింద్, రాజు యాదవ్, బోసాని పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిసెల్ సిబ్బందికి సాంకేతిక నైపుణ్యం ఎంతో అవసరం : సిపి మహేష్ భగవత్

కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ మహేష్‌భగవత్

నేరెడ్‌మెట్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: ఐటిసెల్ సిబ్బందికి సాంకేతిక నైపుణ్యత ఎంతో అవసరమని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ పేర్కొన్నారు. ఐటిసెల్ సిబ్బందికి 2రోజులపాటు సీసీ కెమెరాల నియంత్రణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెడ్‌మెట్ వాయుపురిలోని కమీషనరేట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాచొకండ పరిధిలో ప్రతి 6 నెలలకు ఒక్కసారి సిబ్బందికి శిక్షణఇవ్వడం జరుగుతుందన్నారు. ఎఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు నేర నియంత్రణలో భాగంగా మంచి ఫలితాలను పొందే అవకాశం ఉందన్నారు. శిక్షణ కార్యక్రమం ద్వారా ఐటిసెల్ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రైనర్ మదన్‌మోహన్, ఎం శ్రీధర్, ఐటిసెల్ ఇన్స్‌పెక్టర్ సునీల్, ఎస్సైలు సుధాకర్, శ్రీకాంత్, ఆర్ఎస్సై, ఐటిసెల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి : ధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : దుర్వాసన కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు వెంటనే పరిష్కరించాలని మహేశ్వరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ధీరజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కెపురం డివిజన్ మార్గదర్శికాలనీ మెయిన్‌రోడ్, బాబు జగ్జీవన్‌రామ్‌భవన్ వెనుక భాగాన ఉన్న కాలి స్థలంలో పందులు తిష్ట వేయడంతో దుర్వాసన వెదజల్లుతోందని దీంతో చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు సమస్యపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాములు యాదవ్, జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ అశోక్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సరైన మెలకువలతో గణితాన్ని సులువుగా నేర్చుకోవచ్చు

హయత్‌నగర్, డిసెంబరు 22 ప్రభాతవార్త: గణితం ప్రతి ఒక్కరి జీవితంలో భాగమని సరైన మెలకువలతో గణితాన్ని సులువుగా నేర్చుకోవచ్చని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, గణిత శాస్త్ర విభాగం అధ్యక్షులు నరేందర్‌రెడ్డి అన్నారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ఆయన జీవిత ఘట్టాలను వివరించారు. పట్టుదలతో చదివి అనుకున్నలక్ష్యాలను సాధించాలని సూచించారు. గణితంలో రాణించడం ద్వారా పోటీ పరీక్షలలో రాణించి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.శ్రీనివాసులు, డి.వెంకటేశ్వరరావు, అవేస్ మోయుద్దిన్, డా.ఉపేంద్ర పాల్గొన్నారు.

సెయింట్ జోసెప్‌లో క్రిస్మస్ వేడుకలు

ఉప్పల్, డిసెంబరు 22 ప్రభాతవార్త : హబ్సిగూడలోని సెయింట్ జోసెప్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాలలో క్రిస్మస్ టి, క్రిస్మస్ ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : డిఇ సురేష్

మలక్‌పేట, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్ఆర్ జోన్ సిజిఎం పి. ఆనంద్, చంపాపేట విద్యుత్ శాఖ డిఇ సురేష్‌లు పేర్కొన్నారు. చంపాపేట విద్యుత్ శాఖ డిఇ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలను వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. అనంతరం రెవరండ్ ఐజి దయాకర్‌రావు ముఖ్య ప్రసంగం చేసారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారఉలల రామ్మోహన్, రమణారెడ్డి, రామకృష్ణ, యాదగిరి, వెంకటాచారి, సంగమేశ్వర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా ఉంటూ కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గృహ సముదాయాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ విద్యావతి

హయత్‌నగర్, డిసెంబరు 22 ప్రభాతవార్త: కాలనీవాసులు మెరుగైన పారిశుద్ధ్య సాధనకు కృషిచేయాలని మున్సిపాలిటీ నుంచి సదుపాయాల కల్పనకు తాము చర్యలు తీసుకుంటామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి అన్నారు. వార్డుపరిధిలో నూతనంగా ఏర్పాటైన గృహ సముదాయాన్ని (బృందావన్ కాలనీని)వారు ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీవాసులంతా కలసి కట్టుగా ఉంటూ కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. సమస్యల తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో నిధులను కేటాయించి కాలనీలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు చంద్రయ్య, వెంకటేష్, మోహన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, నరసింహ, రహీంషేక్, బాపూజీ పాల్గొన్నారు.

విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ అభ్యసించాలి: శ్రీనివాసరావు

విజేతను అభినందిస్తున్న సిల్వర్ డ్రాప్స్ శ్రీనివాసరావు

సరూర్‌నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: నేటి కాలానికి అనుగుణంగా విద్యార్థులు స్వీయ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సిల్వర్ డ్రాప్స్ విద్యాసంస్థల ఛైర్మన్, బ్లాక్ బెల్ట్ హోల్డర్ జె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సౌత్‌ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో 25కిలోల విభాగంలో వెండి పతకాన్ని సాధించిన సిల్వర్ డ్రాప్స్ విద్యార్థిని డి.కె.సహస్రను ఆయన పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్‌ను అభ్యసిస్తే తమను తాము రక్షించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ పన్నాల

సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

నాచారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ మల్లికార్జున్‌నగర్ కాలనీలో స్థానికుల ఫిర్యాదుతో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. డ్రైనేజీ, మ్యాన్‌హోల్ చాంబర్లు, బాక్స్‌డ్రైన్, సీసీరోడ్డు విద్యుత్‌స్థంబాల ఏర్పాటువంటి సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. బాక్స్‌డ్రైన్ పనులను మంజూరుదిశలో ఉందని వీలైనంత త్వరలో పనులను ప్రారంభమయ్యే విధంగా చూస్తానని హామినిచ్చారు. దీనితోపాటు సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని స్థానికులకు హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ బిక్షపతి, రామారావు, సుజిత్, స్థానిక కాలనీ అధ్యక్షుడు ఎస్‌వి. ఆనంద్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రవిసాగర్, రామయ్య, మల్లారెడ్డి, మణెమ్మ, పరమేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, అశోక్ రెడ్డి, సోమయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంక్‌లైన్ పనులు పూర్తి చేయకుంటే ఆందోళన: బిజెవైఎం

సరూర్‌నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 29, 23, 22, 1 డివిజన్లలో ట్రంక్ లైన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి తెలంగాణ పురపాలక పరిపాలన శాఖ కమీషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎన్‌డిపి కింద చేపట్టిన పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా పనులు పూర్తి చేయకపోతే బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడికె రవితేజ, నెమలి సోను యాదవ్, దేశపాక జగన్, భువన చంద్ర, భరత్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ కాలనీలో పైపులైన్ పనుల పరిశీలన : శాంతిశేఖర్

పనులను పరిశీలిస్తున్న శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: నాచారం డివిజన్ అన్నపూర్ణ కాలనీలో కొనసాగుతున్న పైపులైన్ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించే విదంగా అధికారులు చూడాలని సూచించారు. అదేవిదంగా అన్నపూర్ణ కాలనీలో రోడ్డు మరమ్మతు పనులను చేపట్టనున్నట్లు వెల్లడించారు. గొల్లముత్యాలు బావి భూగర్భ డ్రైనేజీ పైపులోకి అన్నపూర్ణ కాలనీ పైపులైన్లను కలుపడంతో డ్రైనేజీ సమస్యతలెత్తదని కార్పొరేటర్ చెప్పారు. స్థానికంగా మ్యాన్ హోళ్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, విఠల్‌యాదవ్, కట్టబుచ్చన్నగౌడ్, బిక్షపతి యాదవ్, నరసింహ్మ, కైలాష్, పాండు, సాయిలు, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల వద్ద తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు

తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు కొన్ని సంవత్సరాలుగా మరుగుదొడ్ల సౌకర్యంలేక ఇబ్బందులు పడుతుండడంతో ఆందోళనకు దిగిన విద్యార్థులకు మద్దతుగా మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా పోరాటం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుల దేప భాస్కర్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, నాయకులు చల్లా నరసింహారెడ్డి, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, నల్లెంకి ధనరాజ్‌గౌడ్ జైపాల్‌రెడ్డి, సూర్యపల్, శరత్‌రెడ్డి ఆందోళనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆందోళనతోనే విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆందోళనకు గురై తాత్కాలిక మరుగుదిడ్లు ఏర్పాటు చేశారని భాస్కర్‌రెడ్డి, రామ్‌రెడ్డిలు తెలిపారు. విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే మరుగుదిడ్ల శాశ్వత నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

బాలాపూర్‌లో రామానుజన్ జయంతి

ప్రదర్శను ప్రారంభించి తిలకిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: ప్రఖ్యాత భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గురువారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గణిత ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సుకు పదునుపెట్టే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయమన్నారు. శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి మనోహర్, ప్రధానోపాధ్యాయుడు చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు మైనంపల్లి, బేతి, ప్రకాష్‌గౌడ్, వివేకానంద తదితరులు

ఉప్పల్,డిసెంబరు 22 ప్రభాతవార్త: ఇటీవల మంత్రిమల్లారెడ్డి పై నిరసన గళం వినిపించిన మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు తిరుమలలో మరోసారి బేటి కావడం చర్చనీయాంశంగా మారింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే వివేకానంద్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే బండ ప్రకాష్‌గౌడ్‌లను బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరంతా హైదరాబాద్ నుంచి కలిసి వెళ్లినట్లు ప్రచారం జరుగుతుంది. బుధవారం శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక బేటి అయినట్లు సమాచారం. మంత్రి మల్లారెడ్డిపై తిరుగుబాటు చేసిన ఎమ్మెల్యేల వెనుక అధిష్టానం ఉందా, లేక మరేదైనా విషయంలో వీరంతా ఒక్కటిగామారి మంత్రి మల్లారెడ్డిని టార్గెట్ చేశారనే విషయం సందిగ్ధంగా మారింది. వీరితోపాటు పలువురు బిఆర్ఎస్ నేతలు శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలి: లార్డ్స్ బీరప్ప

లార్డ్స్ పాఠశాలలో గణిత శాస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన మ్యాథమెటిక్స్ మోడల్స్‌ను తిలకించి అభినందించారు. అనంతరం లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ నేటి కాలంలో గణితం తప్పనిసరైందన్నారు. రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనా ్నరు.

కాలనీవాసులతో కార్పొరేటర్ శ్రీవాణి అల్పాహారం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కుమార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని జేబీ కాలనీ వాసులతో గురువారం ఉదయం అల్పాహారం చేసి కాలనీలోని సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యల గురించి కార్పొరేటర్కు కాలనీవాసులు వివరించారు. సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కార్పొరేటర్ తెలిపారు.

సెప్టిక్ ట్యాంకుల మురుగును ఓపెన్ నాలాలో వదలడంపై అభ్యంతరం

సెప్టిక్ ట్యాంకుల మురుగు ఓపెన్‌నాలాలో వదులుతున్న దృశ్యం

సరూర్‌నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని వివిధ కాలనీల్లో సెప్టిక్ ట్యాంకుల నుండి తెచ్చిన మురికిని కార్పొరేషన్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్ సమీపంలో బడంగ్‌పేట్ ప్రధాన రహదారి పక్కనున్న ఓపెన్ నాలాలో వదలడంపై కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ పెద్దబావి వెంకట్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. టాయిలెట్ లేని నాలాలో రోజుకు సుమారు పది ట్రిప్పుల వరకు వాహనాల ద్వారా మురుగును వదలడంతో స్థానికంగా తీవ్ర దుర్వాసన ఉంటుందనీ అంతే